# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక




## 'విక్షిత్ భారత్' రోడ్‌మ్యాప్ ఎన్నికల ఎజెండా

నేడు బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసే అవకాశం

2లో..


సంపుటి: 2 | సంచిక: 3 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 14 ఏప్రిల్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


# తులం బంగారం ఏడ పోయింది

### ఇస్తామన్న హామీని ఎందుకు అమలు చేయరు
### ప్రజలను మోసం చేసే కాంగ్రెస్ పట్ల అంకుశం కావాలి
### పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలి
### చేవెళ్ల వేదికగా కెసిఆర్ పిలుపు



చేవెళ్ల, ఏప్రిల్13 (ప్రభాత ఉదయం): కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతో పాటు తులం బంగారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామని హామీ ఇచ్చింది.. ఇప్పుడు తులం బంగారం యాడపోయిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశ్నించారు. కుల, మతాల ప్రసక్తి లేకుండా కల్యాణలక్ష్మి ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ ఏం హామీ ఇచ్చింది. కేసీఆర్ రూ.లక్షనే ఇస్తున్నడు. మా ప్రభుత్వం వస్తే తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పారు. యాడికి పోయింది తులం బంగారం. మొన్న సిరిసిల్లలోనే అడిగినా. తులం బంగారం కొందామంటే మార్కెట్‌లో దొరుకతలేదా? ఈ ప్రభుత్వానికి.ఇది ప్రజలను మోసం చేయడం కాదా?అని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'గురుకులాల పెడితే ఆర్ఎస్ ప్రవీణ్ వాటిని అద్భుతంగా నడిపిస్తే ఐఐటీలు, ఐఐఎంలలో, మెడిసిన్, ఇంజినీరింగ్‌లో వేలాది దళిత, గిరిజన, బలహీనవర్గాల బిడ్డలు ఓవర్సీస్ సాల్కర్‌షిప్ తీసుకొని విదేశాల్లో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. కులవృత్తులపై ఆధారపడ్డ బిడ్డలకు గొల్లకుర్మలకు గొర్రెలు, గంగపుత్రులకు వందకోట్లు రూపాయలు వెచ్చించి చేపపిల్లలు పెంచాం. చేనేత కార్మికులకు పని కల్పించాం. సబ్సిడీలు ఇచ్చాం. గౌడ కులస్తులకు చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనటువంటి పని చేసి చెట్ల మీద ఉండే రకాన్ని వందకు వందశాతం రద్దు చేశాం. ఈ విధంగా బలహీన వర్గాలకు బ్రహ్మాండంగా సహాయం చేశాం. బీసీబంధు పెట్టి బలహీన వర్గాలను ఆదుకున్నాం. వీటన్నింటిని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తదా ? శఠగోపం పెట్టిందా? వాళ్ల పాలసీ ఏందీ? దయచేసి ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి. నేను ఇవాళ కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నా. మీరందరూ గమనించాలి' అన్నారు. ఒక మాట నాకు అర్థమవుతలేదు. 11 సంవత్సరాల కిందట చాలా దారుణమైన పరిస్థితి ఉండేది. ఒకటిన్నర సంవత్సరంలో కరెంటును బ్రహ్మాండంగా తయారు చేసి, రైతాంగానికి, ఇండ్లళ్లకు, పరిశ్రమలకు, ఐటీరంగానికి అందరికీ 24గంటల కరెంటు సరఫరా తొమ్మిది సంవత్సరాల పాటు ఇచ్చాం. కేసీఆర్ పక్కకు పోంగనే కరెంటు ఎందుకు మాయమైంది ? దీనికి కారణం ఏందీ? ఇది ప్రభుత్వ అసమర్థత కాదా? వీళ్లే మనకు ఇప్పుడు సమాధానం చెప్పాలని నేను కోరుతున్నా. వీళ్లు కొత్తగా చేసే అవసరం ఏం లేదు. గత ప్రభుత్వం ఎట్ల నడిపిందో అట్ల నడిపిస్తే సరిపోయే పరిస్థితి. దాన్ని కూడా సరిగా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం ఇవాళ ఉంది. అది కూడా మీరు ఆలోచన చేయాలని అన్నారు. మిషన్ భగీరథ అద్భుత పథకం. ఐక్యరాజ్య సమితి కూడా మనన్ననలు అందించిన పథకం. 10-11 రాష్ట్రాలు మేం కూడా చేసుకుంటామని ఇక్కడికి వచ్చిచూసి అభినందించిన పథకం. ఇవాళ మంచినీళ్లకు ఎందుకు కొరత వస్తుంది? ట్యాంకర్లు ఎందుకు వస్తున్నయ్ ? బోర్లు వేసే పరిస్థితి ఎందుకు వస్తుంది ? ఇది ఎవరి తెలివితక్కువ తనం దయచేసి ఆలోచన చేయాలి. కొత్తవి రాకపోయినా ఉన్నవి ఊడగొడుతున్నరు. అవన్నీ మీరు చూస్తున్నరు. కరెంటుకు ఏం రోగం వచ్చింది? మంచినీళ్లు ఎందుకు ఇవ్వలేకపోతున్నరు ? ఇది ఏం లోపం ? మరి ఎట్ల సరికావాలా? ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మీరు ఓ నిర్ణయం తీసుకోవాలి. తెలంగాణ ప్రజల చేతుల్లో మంచి పద్ధతి, అభివృద్ధికిపోయిన రైతుల చేతులలో ఉన్న ప్రభుత్వం పక్కకు జరిగినంత మాత్రాన ఇన్ని బాధలు ప్రజలకు ఎందుకు రావాలి ? ఇవాళ ప్రజలకు ఏం కావాలి. ప్రజల చేతుల్లో ఓ అంకుశం కావాలి. ఒక హంటర్ కావాలి. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం మెడలు వంచి ఇవన్నీ చేయించేటటువంటి ఒక అంకుశం కావాలని కేసీఆర్ అన్నారు.



## ఇండియన్ గేమర్‌లతో
# మోదీ చిట్‌చాట్
### సరికొత్త శకానికి నాంది పలికిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ఏప్రిల్13 (ప్రభాత ఉదయం): భారత దేశంలోని ప్రముఖ గేమర్లతో ప్రధాని మోదీ చిట్ చాట్ నిర్వహించారు. ప్రముఖ గేమర్లు అనిమేష్ అగర్వాల్, మిథిలేష్ పాటంకర్, పాయల్ ధరే, నమన్ మాథుర్?తో పాటు అన్షు బిష్త్ లు పాల్గొన్నారు. వీరితో కలిసి ప్రధాని మోదీ గేమ్ ఆడారు. దేశ చరిత్రలోనే కనీవిని ఎరుగని రీతిలో మోదీ సరికొత్త శకానికి నాంది పలికారు. యవతను ప్రోత్సహించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. గేమింగ్ పరిశ్రమ భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశంలోని ప్రముఖ గేమర్‌లతో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. భారతీయ పురాణాల ఆధారంగా గేమింగ్ లను రూపొందించాలని ఉదాహరణకు పంచతంత్ర కథలను కీలకంగా చేసుకుని వీటిని రూపొందిస్తే ఎలా ఉ ంటుందన్న అంశంపై చర్చించారు. ఇలాంటి వాటిపై భారతీయులకు అమిత విశ్వాసంతో పాటు చలాకీ తనం కూడా బోధపడుతుందని వివరించారు. ఇలా చేయడం వల్ల ఆడే వారి సంఖ్య పెరిగి అందులో మహిళలను భాగస్వామ్యం చేయడంతో వారికి ఉపాధితో పాటు కెరియర్ ను అభివృద్ధి చేసేందుకు దోహదపడుతుందని చెప్పారు. భారతదేశంలో గేమర్స్ ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా చర్చ జరిగింది. గేమింగ్ అనేది ఒక ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ అని ప్రముఖ గేమర్లు తెలిపారు. దీని వెనుక ఎంత యానిమేషన్ వర్క్ ఉంటుందో దాని గురించి మోదీకి వివరించారు. అయితే

..మిగతా 2లో

# ఇజ్రాయెల్‌పై లెబనాన్ దాడి

### గగనతలంలో డ్రోన్లు, రాకెట్ల ధ్వంసం
### ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతోన్న ఉద్రిక్తత
### ఇజ్రాయిల్ నౌకను సీజ్ చేసిన
### ఇరాన్‌మధ్యప్రాచ్యంలో గందరగోళ పరిస్థితులు
### ఇజ్రాయిల్ కి చెందిన కంటైనర్ షిప్‌న స్వాధీనం
### ఇజ్రాయిల్ నౌకలో 17 మంది భారతీయ సిబ్బంది
### ముందస్తు విడుదల కోసం ప్రయత్నిస్తున్న భారత్



2

# గౌరవ డాక్టరేట్ అందుకున్న రామ్ చరణ్

హైదరాబాద్, ఏప్రిల్ 13 (ప్రభాత ఉదయం): గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌కి చెన్నైలోని వేల్స్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. శనివారం రామ్ చరణ్ అభిమానుల సోషల్ మీడియా పేజీలలో గ్రాడ్యుయేషన్ వేడుకలో నటుడు గౌరవ డిగ్రీని అందుకున్న కొత్త ఫొటోలను షేర్ చేశారు. ఇక ఈ వేడుకకి ఆయన ముఖ్య అతిథిగా కూడా అధ్యక్షత వహించాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కొత్త వీడియోలో, రామ్ చరణ్ వేదికపై చీఫ్ గెస్ట్ మరియు విశ్వవిద్యాలయంలోని ఇతర గౌరవ సిబ్బంది నుండి గౌరవాన్ని అందుకోవడం కనిపించింది. రామ్ చరణ్ రెడ్ గ్రాడ్యుయేషన్ గౌనులో కనిపిస్తున్నారు. ఇక వేల్స్ విశ్వవిద్యాలయం యొక్క అధికారిక X ఖాతా కూడా చరణ్ తో ఒక గ్రూప్ ఫోటోను పంచుకుంది. రామ్ చరణ్ 14వ వేల్స్ విశ్వవిద్యాలయం వార్షిక కాన్వకేషన్‌లో గౌరవ డాక్టరేట్ ఆఫ్ లిటరేచర్ డిగ్రీని అందుకున్నారు.రామ్ చరణ్ 2007లో చిరుత సినిమాతో తెరంగేట్రం

..మిగతా 2లో



# రైతులకు రుణమాఫీ, 500 బోనస్ ఏమయ్యింది



### ప్రజలు ఆదుకోవడంలో కాంగ్రెస్, బిజెపి విఫలం
### ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్
### ఎన్నికల ప్రచారంలో నిలదీసిన హరీష్ రావు

మెదక్, ఏప్రిల్13 (ప్రభాత ఉదయం): ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని, అలాంటి పార్టీలను లోకసభ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. దౌల్తాబాద్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ యువత సమావేశంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పీ వెంకట్రామరెడ్డితో కలిసి పాల్గొన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ చేసిందేమి లేదని.. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయన్నారు. నల్లధనం తెచ్చి పేదల ఖాతాల్లో వేస్తామని మోసం చేశారని.. పేదలకు చేసిందేమీ లేదని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందనన్నారు. మాయమాటల రఘునందన్ గురించి దుబ్బాక ప్రజలకు తెలుసునన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రూ.2 లక్షల రుణమాఫీ ఏమైందని, రైతు భరోసా, వడ్లకు రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. దౌల్తాబాద్‌కు వచ్చేటప్పుడు మిరుదొడ్డిలో మహిళా రైతులతో మాట్లాడానని, వడ్లు ఎవరూ కొనడం లేదని వాపోయారని తెలిపారు. మహాలక్ష్మి ద్వారా రూ.2500, నిరుద్యోగ భృతి కూడా మోసం చేశారన్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏనాడైనా జై తెలంగాణ అన్నారా అని ప్రశ్నించారు. ఎన్నికల హామీలపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కేంద్రంలో పదేళ్లు అధికారం చేపట్టిన బీజేపీ తెలంగాణకు ఏం చేశారని నిలదీశారు. కేసీఆర్

..మిగతా 2లో



## పార్లమెంట్ ఎలక్షన్‌లో ప్రజలు బీఆర్‌ఎస్‌కు బుద్ధిచెప్పాలి

### ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్

కరీంనగర్, ఏప్రిల్13 (ప్రభాత ఉదయం): కరీంనగర్ లోని డ్రైనేజీ త్రాగునీరు సమస్యలను తెలుసుకునేందుకు 21వ డివిజన్‌లో ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పర్యటించారు. 21 డివిజన్‌లో డ్రైనేజీ వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బండి సంజయ్ అన్నారు. బోర్ నీళ్లలో కూడా డ్రైనేజీ వాటర్ కలవడంతో నీరు

..మిగతా 2లో




## తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మధ్య
# టఫ్ ఫైట్
### ఎవరికి ఎన్ని సీట్లు వస్తాయో తేల్చేసిన సర్వే

హైదరాబాద్, ఏప్రిల్ 13 (ప్రభాత ఉదయం): తెలంగాణ మరో వారం రోజుల్లో సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. పోలింగ్‌కు సమయం దగ్గర పడుతున్న ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్నాయి. తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఇప్పటికే

..మిగతా 2లో

# రైతులకు రుణమాఫీ, 500 బోనస్ ఏమయ్యింది

మొదటి పేజీ తరువాయి...

అలుపెరుగని పోరాటంతో, అమరుల త్యాగాలతో తెలంగాణ వచ్చిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అమర వీరులకు నివాళులు అర్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత బీజేపీ, కాంగ్రెస్ కలిసిపోయాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని హరీశ్ రావు ÷ర్ అయ్యారు. వడ్లు కొనేవారు లేక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో తనను చూసే ప్రజలు ఓట్లు వేశారని రఘునందన్ రావు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. జాయింట్ కలెక్టర్, కలెక్టర్‌గా పనిచేసిన పీ వెంకట్రామరెడ్డి అందరికీ సుపరిచితుడేనని, ఇక్కడి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు. గతంలో దుబ్బాకలో అనాథలు రాధారాధికలకు అండగా ఉండి.. విద్యాబుద్ధులు చెప్పించి, పెళ్లి కూడా చేసిన మనసున్న వ్యక్తి అన్నారు. ట్రస్టు ద్వారా సేవ చేయడానికి వచ్చిన ఆయనకు అండగా నిలవాలన్నారు.

మెదక్ ఎంపీ అభ్యర్థికి ఘన విజయం అందిద్దామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దుబ్బాక అంటే మొదటి నుంచి ఉద్యమ నాయకులు కేసీఆర్, హరీశ్‌రావు అడుగులో అడుగై ముందుకు సాగడం జరిగిందన్నారు. జిల్లా నుంచే కేసీఆర్, హరీశ్‌రావు ప్రాతినిథ్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థికి ఆదరణ కరువైందని, బీజేపీ అభ్యర్థికి ఆ పార్టీ వాళ్లే ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. మాయ మాటలు చెప్పే రఘునందన్‌ను రెండుసార్లు చిత్తు చిత్తుగా ఓడించడం జరిగిందన్నారు. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ఘోరంగా విఫలమైందన్నారు.





చేవెళ్ల బీఆర్ఎస్ సభలో కాటేదాన్‌కు చెందిన నాయకులు టి. రాము గౌడ్, తదితరులు




చేవెళ్ల బీఆర్ఎస్‌దే అంటున్న టి. రాము గౌడ్



## పార్లమెంట్ ఎలక్షన్‌లో ప్రజలు బీఆర్ఎస్‌కు బుద్ధిచెప్పాలి

మొదటి పేజీ తరువాయి...

దుర్వాసన కొడుతోందని ఆయన వెల్లడించారు. కార్పొరేషన్ పరిధిలోనే ఉన్న 21వ డివిజన్లో అభివృద్ధి పనులను కార్పొరేషన్ ఆదిమరిచిందన్నారు. 21 డివిజన్ పాకిస్తాన్లో ఉందా బంగ్లాదేశ్ లో ఉందా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కార్పొరేషన్ లో మిషన్ భగీరథ నీటి సప్లై ఉందంటూ కేసీఆర్ కేటీఆర్ వ్యాఖ్యలు అబద్ధమని, కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులలో పొట్టు పొట్టుగా పైసలు దండుకున్నారు బీఆర్ఎస్ నాయకులు అని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు తెలివి లేనోళ్ళంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ మండిపడ్డారు. తెలంగాణ కోసం ప్రాణాలు త్యాగాలు చేసిన అమరవీరులను అవమానించిన కేటీఆర్.. తెలంగాణ ప్రజలు తెలివి లేకనే పది సంవత్సరాలు మీకు అధికారం కట్టబెట్టారా.. ఇప్పుడు తెలంగాణ ప్రజలు కళ్ళు తెరిచి పార్లమెంట్ ఎలక్షన్ లో టిఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ ప్రజలను తెలివిలేనోళ్లంటావా? కొట్లాడి తెలంగాణ సాధించి అధికారమిస్తే తెలివిలేనోళ్లంటావా? తెలంగాణ సొమ్మును దోచుకుని తెలివిలేనోళ్లంటావా? అమెరికాలో చిప్పలు కడిగిన నిన్ను మంత్రి చేస్తే ఇదేనా నువ్విచ్చే బహుమతి? తెలంగాణ ప్రజలారా బీఆర్ఎస్ ను ఈడ్చి తన్నండి.. తెలివిలేనోళ్లు మాత్రమే బీఆర్ఎస్ కు ఓటేయండి తెలివి ఉన్నోళ్లెవరూ బీఆర్ఎస్ కు ఓటేయకండి.. బీఆర్ఎస్ కార్యకర్తలారా మీలో తెలంగాణ రక్తమే ప్రవహిస్తే 'క్విట్ బీఆర్ఎస్' అని బండి సంజయ్ అన్నారు.




తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మధ్య

## టఫ్ ఫైట్

మొదటి పేజీ తరువాయి...

చేవెళ్ల నుంచి కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం పూరించగా.. ఇవాళ అదే చేవెళ్ల నుంచి గులాబీ బాస్ కేసీఆర్ ఎన్నికల ప్రచారం షురూ చేయబోతున్నారు. మరోవైపు అన్ని నియోజకవర్గాల్లో ఎవరికి వారు బీజేపీ అభ్యర్థులంతా విస్తృతంగా క్షేత్రస్థాయిలో ప్రచారాలు చేస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ దాదాపు మొత్తం అభ్యర్థులను ప్రకటించగా.. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం, కరీంనగర్ నియోజకవర్గాలకు ప్రకటించాల్సి ఉంది.

ఈ సమయంలో తెలంగాణలో ఏ పార్టీ అధిక సీట్లు సాధిస్తుందో వెల్లడిస్తూ తెలంగాణ ఆవాజ్ అనే సంస్థ తన వీక్లీ సర్వేను విడుదల చేసింది. ఇటీవల క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ప్రజల ఓపీనియన్‌తో సేకరించిన ఫలితాలను విడుదల చేసింది. ఈ సర్వే ప్రకారం కాంగ్రెస్‌కు 29.8%, బీజేపీకి 28.6%, బీఆర్ఎస్‌కు 24.3%, తటస్థులు 12.3%, ఇతరులు 4.9 ఓట్లు వస్తాయని పేర్కొంది. మొత్తంగా కాంగ్రెస్‌కు 6 నుంచి 8 సీట్లు, బీజేపీకి 5 నుంచి 7 సీట్లు, బీఆర్ఎస్‌కు 2 నుంచి 4 సీట్లు, ఇతరులకు ఒక సీట్లు రాబోతోందని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ సర్వే రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెంది లోక్‌సభ ఎన్నికల్లో అయినా సత్తా చాటాలని చూస్తోన్న బీఆర్ఎస్ నేతలకు ఈ సర్వే షాక్‌కు గురి చేసింది.



## 'వికసిత్ భారత్' రోడ్‌మ్యాప్ ఎన్నికల ఎజెండా

న్యూఢిల్లీ,ఏప్రిల్13 (ప్రభాత ఉదయం): లోక్‌సభ ఎన్నికల కోసం నేడు బీజేపీ తన మేనిఫెస్టోను విడుదల చేయబోతోంది. సంక్షేమం, అభివృద్ధి ప్రణాళికతో పాటు 'వికసిత్ భారత్' రోడ్‌మ్యాప్ ఎన్నికల ఎజెండాలో ప్రముఖంగా ఉంటుందని అంతా భావిస్తున్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పార్టీ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం ఉంటుందని, దీనికి ప్రధాని నరేంద్రమోడీ కూడా హాజరవుతారని తెలుస్తోంది. అయోధ్యలో రామమందిర నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దుతో సహా పలు సైద్ధాంతిక వాగ్దానాలను నెరవేర్చిన బీజేపీ, తన తాజా మేనిఫెస్టోలో ఏ అంశాలను ప్రకటిస్తుందనే ఆసక్తి అందరిలో నెలకొంది. యువత, మహిళలు, రైతులు, పేదలు అనేవి నాలుగు కులానే అని పలు సందర్భాల్లో ప్రస్తావించిన ప్రధాని మోడీ, ఈ మానిఫెస్టోలో వారి కోసం హామీలను ఇస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని మేనిఫెస్టో కమిటీ ఈ మేనిఫెస్టోను రూపొందించింది. ఇప్పటికే కాంగ్రెస్ న్యాయ్ సూత్రాల పేరుతో 25 హామీలను ప్రకటించింది. ఇందులో రైతులకు మద్దతు ధర, యువతకు ఉద్యోగాలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ, మహిళలకు ఆర్థిక సాయం వంటి హామీలను ఇచ్చింది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు 7 విడతల్లో దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.



ఇండియన్ గేమర్‌లతో

## మోదీ చిట్‌చాట్

మొదటి పేజీ తరువాయి...

ఈ పరిశ్రమ గురించి బయట చాల మందిలో అనేక అపార్థాలు ఉన్నాయని వాటిపై మీ సమాధానం ఏంటని గేమర్లను అడిగారు మోదీ. నైపుణ్యం ఆధారిత గేమ్‌లను ఎంచుకోవడంపై కూడా స్పందించారు. అయితే మోదీ ప్రశ్నకు బదులుగా అటగాళ్ల మధ్య రెండు రకాలా తేడాలుంటాయని చెప్పారు. ఆదాయాన్ని సంపాదించుకోవడం కోసం ఆడే వారు అనేక టెన్షన్లకు, ఇబ్బందులను ఎదుర్కోవల్సి ఉంటుంది. అలాగే వ్యసనంగా మార్చుకోకుండా కేవలం సరదాగు ఆడటం వల్ల ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తవని చెప్పారు గేమర్లు. ఈ సమావేశంలో, పీఎం మోదీ వీఆర్, పీసీ, కన్సోల్, మొబైల్ గేమింగ్ వంటి వివిధ రకాల ఆటలను ఆడినట్లు తెలిస్తోంది. ఆన్‌లైన్ గేమింగ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం తరఫున ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఎలాంటి నియమాలను రూపొందించిందో మోదీ తెలిపారు. ఇంతేకాకుండా ఇ-స్పోర్ట్స్‌ను పర్యవేక్షించడంలో యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు ఎలాంటి బాధ్యతలు అప్పగించిందో కూడా ఈ చిట్ చాట్?లో ప్రస్తావించినట్లు తెలుస్తోంది.


## గౌరవ డాక్టరేట్ అందుకున్న రామ్ చరణ్

మొదటి పేజీ తరువాయి...

చేశారు. అప్పటి నుండి, తన కెరీర్‌లో మగధీర, ఎవడు మరియు ధృవ వంటి అనేక విజయవంతమైన చిత్రాలలో నటించారు. SS రాజమౌళి దర్శకత్వం వహించిన RRR ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. నాటు నాటు ఉత్తమ ఒరిజినల్ సాంగ్‌గా ఆస్కార్‌ను గెలుచుకుంది. ఇక రామ్ చరణ్ పనితనానికి నంది అవార్డులు, ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సహా సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డులను అందుకున్నారు. ఇక ఇప్పుడు డాక్టరేట్ అందుకున్నారు. వేల్స్ విశ్వవిద్యాలయం వివిధ రంగాలలో విశిష్ట వ్యక్తులను గుర్తిస్తూ గౌరవిస్తూ వస్తోంది. అందులో రామ్ చరణ్ వినోద పరిశ్రమలో చేసిన కృషికి గౌరవాన్ని అందుకుంది. ఇక రామ్ చరణ్ చంద్రయాన్, ఇస్రో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ పి వీరముత్తువేల్‌తో కలిసి వేడుకలో పాల్గొన్నారు.



బండ్లగూడ వికాస్ నగర్ లో నవీన్ ఇంట్లో చిందరవందరగా సామాగ్రి



వివరాలు వెల్లడిస్తున్న నవీన్ సోదరుడు సుమిత్

## బండ్లగూడ వికాస్ నగర్‌లో చోరీ

### కర్ణాటకలోని గుడికి వెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల చేసిన దొంగలు

బుద్వేల్, ఏప్రిల్13(ప్రభాత ఉదయం): కర్ణాటకలోని దేవాలయానికి వెళ్ళొచ్చేసరికి ఇంట్లో దొంగలు పడి 16 తులాల బంగారం, రూ. 25 వేల నగదు దోచుకెళ్లారు. ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడ వికాస్ నగర్ లో శుక్రవారం జరిగింది. వికాస్ నగర్ లో ప్రయివేటు ఉద్యోగి నవీన్ కుటుంబం నివాసం ఉంటుంది. శుక్రవారం నవీన్ కుటుంబ సభ్యులు అందరూ కలిసి కర్ణాటకలోని దేవాలయానికి వెళ్లారు . రాత్రి 11 గంటలకు ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి కనిపించాయి . లోపలికి వెళ్లి చూడగా బీరువాలో దాచిన 16 తులాల బంగారం , ఇంట్లో దాచిన రూ. 25వేల నగదు కనిపించలేదు. దీంతో వారు రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఈనెల 16న శివరాంపల్లి ఇజ్రాయేల్ క్రైస్ట్ మినిస్ట్రీస్‌లో పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం

### బైబిల్ సందేశాలు అందజేయనున్న మన్నా మినిస్ట్రీస్ యూత్ ప్రెసిడెంట్, ఇంటర్నేషనల్ వర్షిప్ లీడర్ రెవరెండ్ ఎం. యేసుపాల్

బుద్వేల్, ఏప్రిల్13(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఏప్రిల్ నెల సమావేశం ఈనెల 16న శివరాంపల్లి లోని ఇజ్రాయిల్ క్రైస్ట్ మినిస్ట్రీస్ లో నిర్వహించనున్నట్లు రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె. సుందర్ పాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇజ్రాయేల్ మినిస్ట్రీస్ చర్చ్ పాస్టర్ డి పద్మ ఇజ్రాయేల్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ ప్రార్థన సమావేశంలో ఇంటర్నేషనల్ వర్షిప్ లీడర్, మన్నా మినిస్ట్రీస్ యూత్ ప్రెసిడెంట్, సంగారెడ్డి రాక్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ ఎం. యేసుపాల్ బైబిల్ సందేశాలను అందజేయనున్నారు. రాజేంద్రనగర్ మండలంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఏర్పాటు చేయాలనే మన్నా మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎర్నెస్ట్ పి కోమానపల్లి దర్శనాన్ని రాజేంద్రనగర్ మండలంలో ఉన్న పాస్టర్లలందరికి తెలిపి 12 సంవత్సరాలకు పూర్వం పాస్టర్స్ ఫెలోషిప్ ఏర్పాటు చేయడంలో రెవరెండ్ ఎం యేసు పాల్ ఎంతగానో కృషి చేశారు.



రెవరెండ్ ఎం యేసుపాల్

## ఇజ్రాయెల్‌పై లెబనాన్ దాడి

లెబనీస్, ఏప్రిల్13 (ప్రభాత ఉదయం): ఓ వైపు హమాస్ తో పోరాడుతున్న ఇజ్రాయెల్ ఇప్పుడు ఇరాన్ తో కూడా పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రోజు రోజుకీ ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తత పెరుగుతోంది. దీంతో వ్యవహారం యుద్ధం దాకా చేరింది. ఇరాన్ త్వరలో ఇజ్రాయెల్ పై దాడి చేసే అవకాశం ఉందని అమెరికా ఇప్పటికే హెచ్చరించింది. కాగా, ఇజ్రాయెల్ పై లెబనాన్ దాడి చేసిందనే వెలువడ్డాయి. లెబనాన్ నుంచి ఉత్తర ఇజ్రాయెల్ వైపు డజన్ల కొద్దీ రాకెట్లు ప్రయోగించబడ్డాయి. ఇందుకు సంబంధించిన వీడియో కూడా బయటకు వచ్చింది. అయితే ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఈ రాకెట్లను గగనతలంలో ధ్వంసం చేసింది. దాడి గురించి ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ( మాట్లాడుతూ.. రాకెట్ దాడికి కొద్దిసేపటి ముందు ఉత్తర ఇజ్రాయెల్‌లో హెచ్చరిక సైరన్‌లు మ్రోగించినట్లు పేర్కొన్నారు. ఆ తర్వాతే ఈ దాడి జరిగింది. లెబనీస్ భూభాగం నుంచి వస్తున్న సుమారు 40 లాంచీలను గుర్తించామని వాటిలో చాలా వరకు అడ్డుకున్నామని IDF తెలిపింది. కొన్ని రాకెట్లు బహిరంగ ప్రదేశాల్లో పడిపోయాయి. ఇప్పటి వరకు ఎటువంటి ప్రాణనష్టం లేదా గాయపడినట్లు నివేదికలు అందలేదని వెల్లడించింది. ఇంతకుముందు కూడా లెబనాన్ నుంచి ఇజ్రాయెల్ భూభాగంలోకి ప్రవేశించిన రెండు హిజ్బుల్లా పేలుడు UAVలను IDF వైమానిక రక్షణ శ్రేణి విజయవంతంగా అడ్డగించిందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తెలిపింది. ఇంటర్‌సెప్టర్ నుంచి ష్రాప్నెల్ పడిపోయే ప్రమాదం కారణంగా రామోట్ నఫ్తాలీలో సైరన్లు మోగించారు.లెబనీస్ భూభాగం నుంచి రామోట్ నఫ్తాలీ వైపు రాకెట్ దాడులు జరిగినట్లు ముందుగా గుర్తించామని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. ముప్పును తొలగించడానికి IDF దక్షిణ లెబనాన్‌లోని అనేక ప్రదేశాలపై దాడి చేసింది. క్షిపణులు మాత్రమే కాకుండా, లెబనాన్ నుంచి ఇజ్రాయెల్ గగనతలంలోకి ప్రవేశించిన రెండు డ్రోన్‌లను కూడా IDF నిలిపివేసిందని ఆయన పేర్కొన్నారు. రెండు డ్రోన్‌లు హిజ్బుల్లాకు చెందిన పేలుడు డ్రోన్‌లని IDF తెలిపింది. మరోవైపు, లెబనాన్‌లో రాకెట్ దాడుల తర్వాత అమెరికా మరింత అప్రమత్తమైంది. ఇరాన్ దాడి భయంతో మధ్యప్రాచ్యంలో అమెరికా అదనపు బలగాలను పంపుతున్నట్లు అమెరికా అధికారి ఒకరు తెలిపారు. అయితే అమెరికాకు గల్ఫ్ దేశాలు కొత్త సమస్యను సృష్టించాయి. ఇరాన్‌పై దాడి చేసేందుకు తమ భూభాగంలోని సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతినివ్వమని కువైట్, ఖతార్‌లు అమెరికాకు స్పష్టం చేశాయి. గల్ఫ్ దేశంలో అమెరికాకు భారీ సైనిక స్థావరం ఉంది. ఇక్కడ సుమారు 40 వేల మంది సైనికులు మోహరించినట్లు తెలుస్తోంది. అయితే, ఈ కార్గో నౌకలో ఉన్న మొత్తం 25 మంది సిబ్బందిలో 17 మంది భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భారతీయులు ఉన్నారని మాకు తెలుసు. మేము ఇరాన్‌తో భారత్ దౌత్యమార్గాల ద్వారా టచ్‌లో ఉందని భారతీయ పౌరుల భద్రత, సంక్షేమం, ముందస్తు విడుదల కోసం ప్రయత్నిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఓడ కంపెనీ ఇటాలియన్-స్విస్ గ్రూప్ ఎంఎస్‌సీ దీనిపై స్పందించింది. అందులో 25 మంది సిబ్బంది ఉన్నట్లు తెలిపింది. వారి శ్రేయస్సు కోసం ఓడను సురక్షితంగా తిరిగి వచ్చేలా చూసుకుంటున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పరిణామాలపై ఇజ్రాయిల్ మండిపడుతోంది. ఇరాన్ ప్రపంచంలోనే అతిపెద్ద టెర్రర్ స్పాన్సర్ అని, దాని నెట్వర్క్ కేవలం ఇజ్రాయిల్, గాజా, లెబనాన్, సిరియా ప్రజలను బెదిరించదని ఇజ్రాయిల్ చెప్పింది. ఇరాన్ పాలకులు ఉక్రెయిన్, వెలుపల యుద్ధాలకు ఆజ్యం పోస్తుందని, ఇరాన్ దురాక్రమణ నుంచి రక్షించుకోవడానికి మేము సంసిద్ధతతో ఉన్నామని ప్రకటించింది. పరిస్థితిని తీవ్రతరం చేయడానికి ఇరాన్ ఇలాంటి మార్గాలను ఎంచుకుందని, దీని పర్యవసానాలు భరించాల్సి ఉంటుందని ఇజ్రాయిల్ సైనిక ప్రతినిధి డేనియల్ హగారి అన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు



ప్రచారంలో మాట్లాడుతున్న చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి



### చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి
### కాంగ్రెస్ కి అంత సీన్ లేదు..
### కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకండి..
### ప్రజా ఆశీర్వాద యాత్రలో ప్రజల నుండి విశేష స్పందన

రాజేంద్రనగర్,ఏప్రిల్ 13 (ప్రభాత ఉదయం): చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లో తాను చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర లో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.యాత్ర ముగింపు సందర్భంగా శనివారం మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో యాత్ర కొనసాగింది. ఎక్కడికెళ్లినా ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పడుతున్నారు. అనంతరం కొండ విశ్వేశ్వర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నామినేషన్ కు ముందు ప్రజలందరి ఆశీర్వాదం తీసుకోవడానికే యాత్రను చేపట్టానన్నారు.కానీ ఈ యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని ఆయన చెప్పారు.యాత్రలో భాగంగా గ్రామాలకు వెళ్లిన తనకు మహిళలు,యువకులు ఘన స్వాగతం పలికారన్నారు.వేలాది మంది స్వచ్ఛంధంగా తరలివచ్చి భారతీయ జనతా పార్టీలో చేరారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు.ప్రజలందరి ఆదరాభిమానాలను చూశాక తాను 3 లక్షల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు.

#### కాంగ్రెస్ పార్టీకి సీన్ లేదు..

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం లేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ బీఆర్ఎస్ తో కుమ్మక్కైందని తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ లబ్ధి పొందిందన్నారు.ఐదేళ్ల తర్వాత తెలంగాణలో బిజెపి ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో భారీ మెజార్టీతో మోడీ ప్రభుత్వం మరోసారి ఏర్పడబోతోందన్నారు. మూడోసారి మోడీ భారత్ ప్రధాని అయితే దేశంలోని అన్ని వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో బతికేలా మార్పులు జరుగుతాయన్నారు.తెలంగాణలో ఏమీ మార్పు రాలేదని,బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చిందని అన్నారు.దొంగలుపోయి గజదొంగలు వచ్చినట్లుగా,తెలంగాణలో బిఆర్ఎస్ పోయి రేవంత్ రెడ్డి పాలన వచ్చిందని ఆయన విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన, కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలే కాంగ్రెస్ పార్టీని గెలిపించాయని ఆయన చెప్పారు.కానీ లోక్ సభ ఎన్నికల్లో ఆ పరిస్థితి ఉండదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల నాయకులు కూడా ఈ సారి తన గెలుపు కోసం పని చేయడానికి సిద్ధమయ్యారని ఆయన తెలిపారు.కాంగ్రెస్ నేతలను వేధించిన రంజిత్ రెడ్డి పై ఆయన ఫైరయ్యారు. రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు.దీంతో వారంతా ఇప్పుడు రంజిత్ రెడ్డికి సహకరించడం లేదన్నారు.ఓటమి భయం పట్టుకోవడంతో రంజిత్ రెడ్డి కులాలు,మతాల పేరిట ఓట్లు అడుక్కుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల లోక్ సభ సెగ్మెంట్ పరిధిలోని బీజేపీ ముఖ్యనాయకులు,కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ ఫెడరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ ఉత్సవ కమిటీ

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ చూపిన మార్గంలో నడవాలి

### రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ ఫెడరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్

#### జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఆహ్వాన పత్రాన్ని అందజేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ

రాజేంద్రనగర్,ఏప్రిల్13 (ప్రభాత ఉదయం): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరి వాడని తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ ఫెడరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డా.బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు పచ్చనర్సింగ్ రావు,ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం,మాజీ కౌన్సిలర్ కెఎస్.దయానంద్ ఆధ్వర్యములో బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు అందజేసి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాలు,దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు.ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహావ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.వారి ఆశయాలను సాధించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళిగా పేర్కొన్నారు.ప్రతిఒక్కరూ భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని కోరారు.అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



చేవెళ్ల సభకు తరలిన అత్తాపూర్ డివిజన్ బిఆర్ ఎస్ నాయకులు

## అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

### చలో చేవెళ్ల సభకు భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 13 (ప్రభాత ఉదయం): చేవెళ్లలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు వనం శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 500 మందికి పైగా వాహనాల్లో పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు.లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల వేదికగా శనివారం ఎన్నికల శంఖారావాన్ని పూరించనుంది.సభకు తరలి వెళ్తున్న వాహనా ర్యాలిని జండా ఊపీ శ్రీరామ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వనం శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ...15 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు.ప్రజలకు ఆచరణలో అమలు కాని హామీలు,అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలుపర్చాలని ఆయన డిమాండ్ చేశారు.అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైనా ఇప్పటివరకు 6 గ్యారంటీలను అందించలేదని మండిపడ్డారు.హామీలను కాంగ్రెస్ తుంగలో తొక్కిందని విమర్శించారు.రెండు నెలల్లోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు, రైతుబంధు,రైతు బీమా ఇవ్వడంలేదన్నారు.కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి మరోసారి ఓటేస్తే పదేళ్ల వెనకకు తెలంగాణ వెళుతుందని అన్నారు. సభకు తరలి వెళ్లిన వారిలో బంగి శ్రీనివాస్,మల్లేష్, రమేష్,జంగయ్య,,శ్రీను,ప్రకాష్,రాజు తదితరులు ఉన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు భారీగా తరలి రావాలి

### బిజెపి దళితం నేత వేణుగోపాల్



రాజేంద్రనగర్, ఏప్రిల్ 13(ప్రభాత ఉదయం) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంత్ ఉత్సవాలకు భారీగా దళిత నేతలు దళిత సంఘాలు వివిధ పార్టీల నాయకులు తరలిరావాలని బిజెపి రాజేంద్రనగర్ డివిజన్ దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి ఈ వేణుగోపాల్ కోరారు. ఆదివారం రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించనున్న భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.



మార్కండేయ నగర్ శివాలయంలో హోమం నిర్వహిస్తున్న కాలనీవాసులు

## మార్కండేయ నగర్ వీరాంజనేయ స్వామి దేవాలయం లో ఘనంగా పూజలు

రాజేంద్రనగర్,ఏప్రిల్ 13 (ప్రభాత ఉదయం): మార్కండేయనగర్ లోని శ్రీ శివ పంచాయతన వీరాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి,అమ్మవారికి విశేష పూజలు, అర్చనలు,అభిషేకాలు చేశారు.10 గంటలకు హోమం,పూర్ణాహుతి ఆశీర్వచనం కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయం వార్షికోత్సవం సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.పూజా కార్యక్రమాల అనంతరం వేదపండితులు భక్తులకు తీర్థ ప్రసాదలను అందజేశారు.పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గద్దె కృష్ణ,పగిడిమర్రి సూర్యనారాయణ, గోపాల్ వర్గాల చందు,కోటా శ్యామ్,మహేష్ పంతులు,సిరందాస్ నరేందర్, వినాయక్, జ్యోతి,రాధిక,మమతా తదితరులు పాల్గొన్నారు.



హోమంలో కూర్చున్న దంపతులు



## అంబేడ్కర్ ఆశయాలకనుగుణంగా నడవాలి

### అత్తాపూర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు: వనం శ్రీరామ్ రెడ్డి

#### వనం శ్రీరామ్ రెడ్డిని జయంతి ఉత్సవాల ఆహ్వానించిన కమిటీ ప్రతినిధులు

రాజేంద్రనగర్,ఏప్రిల్13 (ప్రభాత ఉదయం) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వ మానవుడని అత్తాపూర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వనం శ్రీరామ్ రెడ్డి అన్నారు. శనివారం రాజ్యాంగ నిర్మాత,సామాజిక సంస్కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని వనం శ్రీరామ్ రెడ్డిని రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఆహ్వాన పత్రాన్ని అందజేసిన వారిలో జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు పచ్చనర్సింగ్ రావు,ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం,మాజీ కౌన్సిలర్ కెఎస్.దయానంద్, జీవన్ దాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అధ్యక్షుడు వనం శ్రీరామ్ రెడ్డికి అందజేసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వనం శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ...అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, ఆయన సూచించిన మార్గంలో పయనించి నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ఉన్నత విద్యావంతుడిగా ఉన్న అతికొద్ది మంది వ్యక్తుల్లో అంబేద్కర్ ఒకరని తెలిపారు. సమాజంలో నిరుపేద,అణగారిన వర్గాల అభ్యున్నతికోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని వనం శ్రీరామ్ రెడ్డి కొనియాడారు.అట్టడుగు వర్గంలో జన్మించి ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చినా ఉన్నత చదువులు చదివిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు.అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ నిజంగా అర్థం చేసుకుంటే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




చేవెళ్లలో జరిగిన మాజీ సీఎం సభకు పార్టీ శ్రేణులను తీసుకెళ్తున్న సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు యేసు

## మాజీ సీఎం కేసీఆర్ సభకు తరలిన మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### పార్టీ సీనియర్ నాయకులు ఏసు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలిన కార్యకర్తలు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 13(ప్రభాత ఉదయం) చేవెళ్లలో శనివారం జరిగిన మాజీ సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచార సభకు మైలార్ దేవ్ పల్లి డివిజన్ సీనియర్ నాయకులు యేసు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. శనివారం చేవెళ్లకు తరలి వెళ్తున్న కార్యకర్తల బస్సు కు ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా యేసు మాట్లాడుతూ... రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ నాయకత్వంలో మరోసారి పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజా విశ్వాసం కోల్పోయిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వాటిని విస్మరించారని ప్రజలను మోసం చేశారని తీవ్రంగా విమర్శించారు.

# వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ డీకే అరుణ

## సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శిస్తే తిరగబడతాం

### కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కొత్తకోట, ఏప్రిల్ 13(ప్రభాత ఉదయం) సీఎం రేవంత్ రెడ్డి నీ మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ విమర్శిస్తే తిరగబడతామని కొత్తకోట మండలం నాయకులు హెచ్చరించారు. శనివారం కొత్తకోట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, రైతుల ఆదాయం రెట్టింపు, నల్లధనం వెలికితీత, ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు, 2022 నాటికి దేశంలో నిరుపేదలందరికీ ఇండ్లు ఇస్తామన్న బీజేపీ హామీల సంగతేందని డీకే అరుణను నాయకులు ప్రశ్నించారు.పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని చిన్న చింతకుంట మండల కేంద్రంలో నిర్వహించిన చిన్న చింతకుంట, దేవరకద్ర, కౌకుంట్ల మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరై పార్లమెంట్ ఎన్నికలపై కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీ చంద్ రెడ్డి , దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి , మహబూబ్ నగర్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి , టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి దిష నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ... మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు, రోజురోజుకు బిజెపి గ్రాఫ్ పడిపోతుండడంతో, వరుస పెట్టి బిజెపి నాయకులు రాజీనామాలు చేస్తూ ఉండడంతో, సర్వేలలో బిజెపి ఓటమి తేలడంతో డీకే అరుణ స్థాయికి మించి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తుందని అన్నారు. గత పదేళ్ళలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, దేవుని అడ్డం పెట్టుకొని నీచ రాజకీయాలకు బీజేపీ పాల్పడుతుందని, బిజెపి నీచ రాజకీయాలను తిప్పి కొట్టాలన్నారు, గత పదేళ్లు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి విద్యార్థులకు, నిరుద్యోగులకు, రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మళ్లీ ఏం మొహం పెట్టుకుని బిజెపి ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు, ముఖ్యంగా డీకే అరుణ రామరాజ్యం కోసం బిజెపికి ఓటెయ్యాలి అంటున్నారు... గత పదేళ్లు కేంద్రంలో ఉన్నది రామరాజ్యం కాదా...లేక రాక్షస రాజ్యమా అంటూ జియంఆర్ ప్రశ్నించారు..కాంగ్రెస్ పార్టీలో ఉండి 10 ఏళ్ళ అధికారం అనుభవించి, ఏం మొహం పెట్టుకుని డీకే అరుణ బిజెపి తరఫున ఓట్లు అడుగుతోందని తీవ్రంగా విరుచుకుపడ్డారు, ఎమ్మెల్యేగా, మంత్రిగా రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని డీకే అరుణ విమర్శించడం అంటే తిన్నింటి వాసాలు లెక్కబెట్టడం లాంటిదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి హామీలు అమలుపరచాలన్న సంకల్పంతో చిత్తశుద్ధితో పని చేస్తుందని పేర్కొన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నబిన్నం చేసిన, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని తెలిపారు, అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలు (ఉచిత బస్, 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ బీమా) అమలు చేసిందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ హామీలను నెరవేర్చిందని ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా మహబూబ్ నగర్ జిల్లాలో ఈ పథకాలు అమలుకు నోచుకోలేదని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని త్వరలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు, కాంగ్రెస్ శ్రేణులు అసెంబ్లీలో ఎన్నికల్లో ఆదరించినట్లే పార్లమెంట్ ఎలక్షన్ లో కూడ కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఎమ్మెల్యే జియంఆర్ కోరారు.అనంతరం ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ...గత అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్ అసెంబ్లీ స్థానంలో సొంత పార్టీ బీజేపీ అభ్యర్థికి వెన్నుపోటు పొడిచి తన తమ్ముడు బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి గెలుపునకు డీకే అరుణ మద్దతు ఇచ్చారని, గద్వాలలో బీజేపీ పార్టీ అభ్యర్థి వాల్మీకి బోయ సామాజిక వర్గానికి చెందిన శివారెడ్డి కి వెన్నుపోటు పొడిచి తన అల్లుడు బిఆర్ఎస్ అభ్యర్థి కృష్ణ మోహన్ రెడ్డికి డీకే అరుణ మద్దతు ఇచ్చారని అన్నారు, విలువలు లేని వ్యక్తి డీకే అరుణ అంటూ అరుణపై తీవ్రస్థాయిలో వంశీచంద్ రెడ్డి విరుచుకుపడ్డారు. ఈ ఎన్నికల్లో డీకే అరుణకు గుణపాఠం చెప్పి ఎన్నికలు అంటే భయపడేలా డీకే అరుణకు తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళుతున్న పలువురు కార్యకర్తలను సన్మానించిన నాయకులు. అనంతరం కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, చిన్న చింతకుంట మండలం పెద్ద వడ్డేమాన్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ఆహ్వానించారు.


పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

## తెలంగాణ రాష్ట్రాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్‌దే

### కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం.**

కూకట్‌పల్లి, ఏప్రిల్ 13 (ప్రభాత ఉదయం): దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా బాలాజీనగర్ డివిజన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో బిఆర్ఎస్‌ని గెలిపించుకుందామని, ఎన్నోవేల కోట్ల రూపాయలతో బి.ఆర్.ఎస్ పార్టీ హయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టారు. శాంతిభద్రతలు విషయంలో అత్యాధునిక టెక్నాలజీతో పోలీస్ కంట్రోల్ రూమ్, ఎక్కడికి అక్కడ ఫ్లైఓవర్లు, భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ తో పాటు సిసి రోడ్లు, పార్కులు ఇంకా ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. అంతేకాకుండ మురుగునీటి వ్యవస్థను శుద్ధి చేయడానికి ఎస్ టి పి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని అన్నారు. చేసిన అభివృద్ధికి మనం ఓట్లు వేసి బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి అత్యధిక మెజారిటీ ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, పాతూరి గోపి, పవన్, డాక్టర్ వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


కమలం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్న బిజెపి నాయకులు

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి కొండ విశ్వేశ్వర్ రెడ్డి

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 13 (ప్రభాత ఉదయం): చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తానన్నారు అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్ తెలిపారు. నియోజకవర్గంలోని శనివారం హైదర్ నగర్ డివిజన్ భాగ్యనగర్, హెచ్ఎంటి శాత వాహన, హెచ్ఎంటి హిల్స్, నాగార్జున హొమ్స్, నిజాంపేట్ రోడ్, అల్లాపూర్ సొసైటీ కాలనీలలో స్థానిక కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, నరేష్, నవీన్ గౌడ్, వెలగల శ్రీనివాస్, కృష్ణంరాజు, శేషయ్య, అరుణ్, వేణుగోపాల్ యాదవ్ , కేశవ్ ,సీతారామరాజు , వీరాచారి, దేవ్ ,సునీల్ రెడ్డి, వీరు యాదవ్ , నాగరాజు కృష్ణ , బాలాజీ ,నర్సింగ్,సైదమ్మ ,జ్యోతి ,దుర్గ రాజేశ్వరి మొదలగువారితో రవి కుమార్ యాదవ్ లతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ప్రజాసేవ కోసమే కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు మాటలకు కాలం చెల్లిందన్నారు. తెలంగాణ ప్రజలను ఆ పార్టీ గ్యారెంటీ ల పేరు చెప్పి మోసం చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నోటికొచ్చిన వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని కుమార్ యాదవ్ చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తానుఅని చెప్పిన రేవంత్ రెడ్డి ఎందుకు మాట తప్పారని ఆయన నిలదీశారు. ఇక గత ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో పనులు చేపట్టి తానే నిధులు ఇచ్చినట్టుగా తప్పుడు ప్రచారం చేసుకున్నారని ఆరోపించారు. గ్రామాల్లోని రైతు వేదికలు, వైకుంఠధామాలు, అంతర్గత రోడ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని ఆయన తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిధులు పంపిస్తేనే కెసిఆర్ ఆ పనులన్నీ చేయగలిగారని అన్నారు. నరేంద్ర మోడీ నిబద్ధత కలిగిన నాయకుడని మరోసారి ఆయనను ప్రధానమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కుమార్ యాదవ్ కోరారు. 500 సంవత్సరాలుగా సాధ్యం కానీ అయోధ్య ఆలయాన్ని నిర్మించిన ఘనత నరేంద్ర మోడీ కి మాత్రమే తగ్గుతుంది అన్నారు. నరేంద్ర మోడీ దేశ రక్షకుడని వారు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర ,జిల్లా పద అధికారులు, బీజేవైఎం, మహిళా మోర్చా నాయకురాలు స్రవంతి తదితరులు ఈ పాదయాత్ర పాల్గొన్నారు.

## శంషాబాద్ జిల్లా ఏర్పడకుండా అడ్డుకున్న విశ్వేశ్వర్ రెడ్డి ఓట్లు ఎలా అడుగుతారు

### పిల్లనగోయిల కిరణ్ యాదవ్



శంషాబాద్,ఏప్రిల్ 13,( ప్రభాత ఉదయం): గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నూతన జిల్లాలను ఏర్పాటు చేసినప్పుడు శంషాబాద్ పేరుతో ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేశారని తెలిపారు. శనివారం శంషాబాద్ పట్టణ కేంద్రంలో కిరణ్ యాదవ్ మాట్లాడుతూ.. విశ్వేశ్వర్ రెడ్డి తన తాత పేరు పోతుందనే ఉద్దేశంతో శంషాబాద్ పేరు పై జిల్లా ఏర్పడకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. శంషాబాద్ పేరు తొలగింపజేసిన బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి శంషాబాద్ లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిల్లన గోయిల కిరణ్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ పేరు చెప్పి ఓట్లు అడిగే దమ్ము ధైర్యం కాంగ్రెస్ పార్టీకి ఉన్నదా అని ప్రశ్నించడాన్ని తీవ్రంగా ఖండించారు. శంషాబాద్ ప్రాంతం అభివృద్ధి చెందకుండా అడ్డుపడిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఈ ప్రాంతంలో ఓట్లు అడిగే హక్కు లేదని ఆయన పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నూతన జిల్లాలను ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి శంషాబాద్ జిల్లాగా నామకరణం చేయగా తన తాత కొండా వెంకట రంగారెడ్డి పేరు తొలగింపబడుతుందని ఆయన పట్టుబట్టి శంషాబాద్ పేరును తొలగింప చేశారని ఆరోపించారు. శంషాబాద్ జిల్లా ఏర్పడి ఉంటే ఈ ప్రాంతం ఇప్పటికీ ఎంతో అభివృద్ధి చెందేదని శంషాబాద్ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడడానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కారణమని కిరణ్ యాదవ్ విమర్శించారు. అన్ని పరిస్థితులను గమనిస్తున్న శంషాబాద్ ప్రజలు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ముఖ్యంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. మూడు ఎన్నికల్లో మూడు పార్టీలు మారిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ప్రజలు తిరస్కరిస్తారని పేర్కొన్నారు.


హఫీజ్ పేట్‌లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న జగదీశ్వర్ గౌడ్

## కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

### శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 13 (ప్రభాత ఉదయం): 2వ రోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం గ్రామం,సుబాష్ నగర్,ఇంజనీర్స్ ఎనక్లేవ్ నందు ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి .డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు.చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో భాగంగా శేరిలింగంపల్లి అబజర్వర్,టూరిజం డెవలప్మెంట్ చైర్మన్.పటేల్ రమేష్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్,ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్.జేరిపేటి జైపాల్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్.పూజిత జగదీశ్వర్ గౌడ్ ,ఎంపీ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డి సోదరి వారి తనయుడు.జి.రాజ్ ఆర్యన్ రెడ్డి ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. శనివారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం గ్రామం,సుబాష్ నగర్,ఇంజనీర్స్ ఎనక్లేవ్ నందు డివిజన్ నాయకులు,అధ్యక్షులు,యువకులు,మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలకు కోరారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్ గుండ్రాతి వామన్ గౌడ్

## మహబూబ్ నగర్ ఎంపి స్థానాన్ని బిఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయం

### జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుండ్రాతి వామన్ గౌడ్

కొత్తకోట, ఏప్రిల్ 13(ప్రభాత ఉదయం) మహబూబ్ నగర్ ఎంపీ స్థానాన్ని టిఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయమని వనపర్తి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుండ్రాతి వామన్ గౌడ్ అన్నారు. శనివారం కొత్తకోట మున్సిపాలిటీ, మండల పరిధిలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సందర్భంగా కొత్తకోట మండలంలో సోమవారం బిపిఆర్ గార్డెన్ లో జరగబోయే సమావేశంపై బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వామన్ గౌడ్ మాట్లాడుతూ... పార్టీ శ్రేణులు గత ప్రభుత్వంలో పేద ప్రజల కోసం చేసిన సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రగతిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసే విధంగా ప్రజలను చైతన్య పరిచాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మండల ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ ,మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్ , సిడిసి చైర్మన్ చెన్నకేశవ రెడ్డి , ఆకుల శ్రీను , గాడిల ప్రశాంత్ , జగన్మోహన్ రెడ్డి , నారమన్ అయ్యన్న , శ్రీనివాస్ జీ , అలీం , నాగన్న , తిరుపతన్న , రాములు యాదవ్ , మన్నెం యాదవ్ , వసీం ఖాన్ , వహీద్ , మూలమల్ల వెంకటేశ్వర రెడ్డి , కృష్ణయ్య గౌడ్ , నాగవర్ధన్ రెడ్డి , బాలకృష్ణ రెడ్డి , సుభాష్ , శ్రీనివాస్ రెడ్డి , బాబు , వినోద్ సాగర్ , నాగేశ్వర్ రెడ్డి ,వికాస్ , మహేష్ , రాజ్ కుమార్ , మంద ప్రశాంత్ , రవి కుమార్ , మజీద్ , కార్యకర్తలు పాల్గొన్నారు.



గద్వాల లో బిజెపి కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి చంద్రశేఖర్

## బీజేపీ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

### రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్

గద్వాల, ఏప్రిల్ 13(ప్రభాత ఉదయం)సోషల్ మీడియా ద్వారా, మీడియా ప్రచారం ద్వారా భారతీయ జనతా పార్టీ గెలుపుకు కృషి చేయాలని రాష్ట్ర సంఘటన మంత్రి చంద్ర శేఖర్ అన్నారు. శనివారం గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం వ్యూహాలు ,ప్రణాళికలు సిద్ధం చేసుకుని గెలుపు కోసం పని చేయాలని అన్నారు. బూత్ మేనేజ్మెంట్ ప్రతి ఇంటికి మూడుసార్లు ప్రచారం చేయాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనుకూలమైన వాతావరణం ఉన్నందున, దేశాన్ని విశ్వ గురువుగా నిలిపేందుకు నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని మరోసారి కేంద్రంలో మోడీ సర్కార్ రాబోతున్నదని అన్నారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో దేశంలో 400 సీట్లు పైగా గెలవబోతున్నదని అందులో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఒకటని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో నాలుగు లక్షల పైగా కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఉన్నారని అన్నారు. బూతు అధ్యక్షులు ప్రతి బూతులో 370 పైగా మెజార్టీ వచ్చేటట్టు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బంగారు శృతి, పార్లమెంటు ప్రబారి అశోక్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి, జెడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్, బలిగేర శివారెడ్డి , పురుషోత్తం రెడ్డి, జిల్లా మోర్చాలు, కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.


చేవెళ్లలో జరిగిన మాజీ సీఎం కేసీఆర్ సభకు తరలిన బిఆర్ఎస్ నాయకులు

## చేవెళ్ల సభకు తరలిన కూకట్‌పల్లి బీఆర్ఎస్ నేతలు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 13 (ప్రభాత ఉదయం): కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నేతలు శనివారం చేవెళ్ల లో తలపెట్టిన సమావేశానికి భారీగా తరలి వెళ్లారు. మే నెల జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల నుంచి పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చేవెళ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య అతిథిగా ఏర్పాటు చేసిన సమావేశానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పిలుపు మేరకు కార్పొరేటర్ జూపల్లి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఏ.లక్ష్మీనారాయణ, పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మొగుళ్ల కనకా రెడ్డి, కొండూరు యాదగిరి, రాజు రెడ్డి, శోభా రెడ్డి ,టీ. పద్మ, కె.పద్మ తదితరులు భారీగా తరలి వెళ్లారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.